18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 04 నవంబర్ 2024 | పేజీలు 9



- కొండెక్కిన కూరగాయల ధరలు.. దోచుకుంటున్న వ్యాపారులు..
- అన్ని కాయగూరల ధర కిలో 50 నుండి 60 రూపాయలు పై మాటే..
- బెంబేలెత్తుతున్న సామాన్య ప్రజలు..

# ప్చ్.. కొనలేం.. తినలేం..!

**అమడగూరు, మేజర్ న్యూస్:** గత కొన్ని రోజుల కిందట తుఫాను కారణంగా అధిక వర్షాలు పడడంతో కాయగూరల పంటలు జిల్లావ్యాప్తంగా అపార నష్టం కలిగించింది. కాయగూరల పంటలు అధిక వర్షపాతం వల్ల పొలాల్లో కుళ్ళి.. దిగుబడి తగ్గడంతో కాయగూరల రైతులు మార్కెట్లోకి తక్కువ సరుకుతో రావడం వల్ల గడచిన కొన్ని రోజులు కాయగూరల ధరలు భగ్గుమన్నాయి.ప్చ్...కొనలేం ... తినలేం.. అంటూ ప్రజలు అమడగూరు మండల కేంద్రంలోని వారపు సంతలో

మిగతా 3లో

# చేతివాటం ప్రదర్శిస్తున్న 108 సిబ్బంది



- ఇటీవల కర్నూలుకు తరలించిన రోగి నుంచి 2000 డిమాండ్
- నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వద్ద తమకు మామూలు ఇవ్వాలంటూ వాగ్వాదం
- 108 సిబ్బంది ప్రదర్శిస్తున్న తీరుతో రోగుల తీవ్ర అవస్థలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- పర్యవేక్షణ లోపంతో తీవ్ర ఇక్కట్లు

108 పేద ప్రజల ప్రాణాల రక్షణ కోసం ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజానీకానికి ఒక బహుమతిగా అందజేశారు. ఆయన మరణానంతరం ఆయా ప్రభుత్వాలు ఈ పథకాన్ని కొనసాగిస్తూ చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే సుదీర్ఘ కాలం పాటు రాష్ట్రంలో 108 పేద ప్రజల ప్రాణాల రక్షణలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకుంది.

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

కానీ ప్రస్తుతం ఉన్న సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ రోగుల ప్రాణాలతో రక్తం పీల్చే జలగల్లా మారి వారి తీవ్ర స్థాయి విమర్శలకు కేంద్ర బిందువు గా మారుతున్నారు. ఎందుకు నిదర్శనం ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనలే ప్రధాన ఉదాహరణగా చెప్పొచ్చు. గత నెల 31వ తేదీన దీపావళి పండుగను పురస్కరించుకొని ధర్మవరంకు చెందిన ప్రణీత్ అనే 12 సంవత్సరాల చిన్నారి తన ఇంటి వద్ద దీపావళి పండుగను పురస్కరించుకొని జరుగుతున్న వేడుకను చూస్తున్న సమయంలో కొందరు ఆకతాయిలు అందులో పరుపు వేసి అంటించారు. అక్కడే ఉన్న మరో ఆకతాయి స్ప్రే బాటిల్ను అదులోకి వేశారు. దీంతో కొద్దిసేపు మంటలు చెలరేగి ఒక్కసారిగా పెద్ద ఎత్తున శబ్దంతో భారీగా అగ్ని కిలలు వచ్చి ప్రణీత్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతనిని ఎలాంటి ఆధారం లేని నాగమణి అనే మహిళ అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించింది. ఇక్కడి వైద్యులు శస్త్ర చికిత్స చేయాలని ఇతర ప్రాంతాల కు తరలించాలని సూచించారు. తనకు కనీసం ఇతర ప్రాంతానికి వెళ్లేందుకు డబ్బులు లేవని ఆమె కన్నీటి పర్యంతం అయింది. దీంతో అవుట్ పోస్ట్ పోలీసులు, మరో ఏఎస్ఐ 108 తో మాట్లాడి తల్లి, తీవ్రంగా గాయపడిన చిన్నారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ఒప్పించారు. దీంతో నార్పలకు చెందిన 108 వాహనంలో వారిని కర్నూలుకు తరలించారు. కర్నూలుకు

మిగతా 02



## ఈ నెలాఖరుకు రోడ్డు పనులు పూర్తి చేస్తాం..

### నూతన హిటాచీలకు పూజలు చేసిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి -రాయచోటి నిర్మాణ పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. రోడ్డు నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నూతనంగా తీసుకువచ్చిన నాలుగు ఇటాచిలు జెసిబి వాహనాలకు గాండ్లపెంట మండలం తాళ్లకాల్వ వద్ద పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఇటీవల రోడ్డుపై సోషల్ మీడియాలో పూర్తి కాలేదని కొందరు పోస్ట్ లు పెడుతున్నారని, అయితే నూతనంగా వచ్చిన ప్రభుత్వం మాది అని ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని, ఇప్పటికే మెటల్ వేయడం జరిగిందని, నెలాఖరుకల్లా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కృష్ణ మనోహర్ నాయుడు, ఆర్అండ్బి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో... ప్రత్యేక పూజలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయములో కొలువైన ఆదిత్యునికి అర్చకులు ప్రకాష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామునే సూర్యనారాయణ స్వామి మూలమూర్తికి పంచామృత అభిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు ఆదిత్యుని దర్శన భాగ్యం కల్పించి, వారి పేరు మీద

మిగతా 03



# నకిలీ పట్టాలతో మోసం చేస్తున్న వ్యక్తి అరెస్టు

- 301 దొంగ పట్టాలు, 32 పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇతర డాక్యుమెంట్లు స్వాధీనం
- పరారీలో కదిరి పూర్వపు ఆర్ఐ, మరో ఇద్దరు వ్యక్తులు
- నిందితుడు రిమాండ్ కు తరలింపు
- కదిరి పట్టణ సీఐ నారాయణరెడ్డి వెల్లడి

ప్రభుత్వ భూమికి నకిలీ పట్టాలు సృష్టించి ప్రజలను మోసం చేయడంతో పాటు కదిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొన్న పట్టణంలోని నిజాంవలి కాలనీకి చెందిన షామీర్ బాష అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు కదిరి పట్టణ సిఐ నారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం సీఐ నారాయణరెడ్డి వెల్లడించిన వివరాల మేరకు..



మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషాతో ముద్దాయి షామీర్ భాష

**కదిరి, మేజర్ న్యూస్:**

గత నెల 13వ తేదీన మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ పట్టణ పరిధిలోని సర్వే నెంబర్ 1777- 2 ప్రభుత్వ భూమి నందు అక్రమంగా నిజాంవలి కాలనీకి చెందిన షామీర్ భాష జెసిబి తో భూమిని చదును చేసి అక్కడ లేఅవుట్ వేసి భూ కబ్జాకు పాల్పడినట్లు తెలిపారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని తమకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు. దీంతో ముద్దాయి పరారీలో ఉండగా.. ఆదివారం నిజాంవలి కాలనీలో అరెస్ట్

మిగతా 03

## సాగనీటి సంఘాల రైతుల జాబితాపై
# అభ్యంతరాలు ఉంటే తెలపండి
### తహశీల్దార్ షర్మిల



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగాపురం, శీర్పీ గంగవరం గ్రామాల్లో చిన్న నీటి పారుదల చెరువుల కింద ఉన్న సాగునీటి సంఘాలలో రైతుల జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సచివాలయంలోగాని, మండల తహసిల్దార్ కార్యాలయంలోగాని రైతులు తెలియజేయాలని తహశీల్దార్ షర్మిల తెలిపారు. ఈ మూడు గ్రామాల్లోని చెరువు కింద ఉన్న సర్వే నంబర్ లోని రైతులు జాబితాను ఆయా గ్రామ సచివాలయంలో బోర్డులో వేయడం జరిగిందని ఏమన్నా సమస్యలు ఉన్నా, ఆయకట్టు భూముల సర్వే నెంబర్ గల రైతులు తమ భూములు అమ్మకాలుగాని, కొనడం జరిగి ఉన్న రైతులు జాబితాలో తమ పేర్లను నమోదుకు రెవిన్యూ అధికారులుకు తెలుపవలెనని తహసిల్దార్ తెలిపారు. మూడు గ్రామాల రైతులు సాగనీటి సంఘాల జాబితాలపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే తహసిల్దార్ కు తెలిపాలని ఈ అవకాశాన్ని ఆయకట్టు కింద ఉన్న భూముల సాగు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చెరుకూరి గంగులయ్యకు ఘన సన్మానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో సరిగమ ఫంక్షన్ హాల్ నందు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసభ్యులు చెరుకూరి గంగులయ్యకు ఎస్సీ ఎస్టీ పలు ప్రజా సంఘాల నాయకులు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ, రాష్ట్రీ హిందూ పరిషత్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వారి సేవలను గుర్తించి గంగులయ్యకు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులుగా మరోసారి గంగలయ సేవలను గుర్తించి అవకాశం కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ నేషనల్ చైర్మన్ మరియు ఫౌండర్ సింగమల వెంకటరమణ, ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులం నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కోటకొండ క్రిష్టప్ప, గొల్లపల్లి నాగేంద్ర, అంకె రాజప్ప, కిష్టప్ప, ముత్యాలప్ప స్వామి, నందకుమార్, శివకుమార్, గోవిందప్ప, వనంపల్లి నరేష్, ఎం ఎన్ మూర్తి పలు ఉద్యోగ సంఘాలు నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హీలింగ్ వైద్యశాల నిపుణుల ఉచిత వైద్య శిబిరం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని కొట్నూరు నిర్మలా వృద్ధాశ్రమంలోని ఒయాసిస్ చర్చిలో బెంగళూరుకు చెందిన శ్రీ హీలింగ్ వైద్యశాల నిపుణులు ప్రశాంత్ కుమార్, సామాజిక సేవకురాలు ఆలిశెట్టి శ్వేతా ఆధ్వర్యంలో పాస్టర్ జాన్ అధ్యక్షతన చేనేత కార్మిక గౌరవాధ్యక్షులు ఏసీ. నాగరాజు సహకారంతో ఉచిత హీలింగ్ వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీలింగ్ వైద్య నిపుణులు మాట్లాడుతూ వాయిద్య పరికరాలు టిబెటియన్ బౌలింగ్ లాంటి పరికరాలతో శబ్ద తరంగాలతో ఈ వైద్యం చేస్తామని పురాతన సత్పురుషుల కాలం నాటి నుండి హీలింగ్ వైద్యం ఉందని లక్షలాది మంది ఈ వైద్యం తో స్వస్థత పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫరూక్ ఖాన్, మానవతా రక్తదాన సంఘం యువ నాయకుడు ఉసామా ఖాన్, బాబన్న,గంగప్ప, అంజన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నార్పలలో డాక్టర్ మానస ఆధ్వర్యంలో
# ఉచిత వైద్య శిబిరం




**శింగనమల(నార్పల)మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలోని శ్రీ తిక్కయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో డాక్టర్ మానస రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. అనంతపురం సాయి నగర్ 3వ క్రాసులోని మానస హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ కొప్పెర్ల మానస రెడ్డి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మానస రెడ్డి మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో తాను పుట్టి పెరగడంతో పాటు ఇక్కడ చదువుకొని తాను డాక్టర్ కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అదే విధంగా తాను పుట్టి పెరిగిన సొంత శింగనమల నియోజకవర్గంలోని మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. పేద మహిళల కోసం తాను ఉచిత వైద్య శిబిరం నార్పలలో ఎర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. ఉచిత వైద్యశిబిరానికి సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన సొంత క్లినిక్ లో కూడా పేద మహిళల కోసం తన చేతనైనంత ఉచిత వైద్య సేవలు అందిస్తానని ఆమె తెలియజేశారు.

## చేతివాటం ప్రదర్శిస్తున్న 108 సిబ్బంది

▸▸ మొదటి పేజీ తరువాయి

చేరుకున్న తరువాత 108 సిబ్బంది వారిని రూ.2వేలు డిమాండ్ చేశారు. తాము అడిగిన డబ్బు అందిస్తేనే డోరు తెరిచి ఇక్కడ వదులుతామని లేకపోతే తిరిగి అనంతపురంకు తరలిస్తామని బెదిరించారు. ఇక్కడి వైద్యులు అందించిన రెఫర్ లెటర్‌ను కూడా అందించకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇదేమి ఉత్తినే వచ్చే వాహనం కాదని తాము అడిగినంత డబ్బులు ఇవ్వాల్సిందేనంటూ వారితో వాగ్వివాదానికి దిగారు. తాను అనేక ఆర్థిక ఇబ్బందులలో ఉన్నానని తనకు భర్త లేడని ఇటీవలే తన కూతురికి శస్త్ర చికిత్స చేయించి తీవ్ర ఆర్థికంగా చితికిపోయానని తన ఇబ్బందులన్నీ చెప్పింది. అయినా కనకరించని ఆ 108 సిబ్బంది ఆమెను మరింత ఇబ్బందులకు గురి చేశారు. తన దగ్గర కేవలం 2500 మాత్రమే ఉన్నాయని తనకు తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని తెలిపిన వారు కనుకరించలేదు. తమకు డబ్బులు అందిస్తేనే డోర్ తెరుస్తామని హుకుం జారీ చేశా రు. ఆమె తప్పని పరిస్థితుల్లో డబ్బులు

> జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి వ్యవహారంపై సమగ్ర విచారణ చేసి సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అందించి తన చిన్నారికి కర్నూలు ఆసుపత్రిలో చేర్చింది. నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి 108 ద్వారా ఓ రోగిని తరలించారు. ప్రైవేటు ఆసుపత్రికి రోగిని తీసుకువచ్చామని తమకు మామూలు అందించాలంటూ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యంతో 108 సిబ్బంది ఇటీవల దౌర్జన్యానికి దిగారు. తాను ఎందుకు చెల్లిస్తామంటూ వారు చెప్పడంతో తమకు అందించాల్సిందేనంటూ వారు హుకుం జారీ చేశారు. ఇలాంటి సంఘటనలు రోజువారీగా మారాయని తీవ్రస్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి

### పర్యవేక్షణ లేని ఉన్నతాధికారి

108 వ్యవహారం జిల్లాలో అత్యంత దౌర్భాగ్యంగా మారింది. గత మూడు నెలల నుంచి జిల్లా మేనేజర్ లేక 108 దిక్కులేని వ్యవహారం కొనసాగుతోంది. మామూళ్ల మత్తులో తోగుతున్న ఉన్నతాధికారులు ఇలాంటి దుర్భరమైన పరిస్థితి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఉన్న కనీసం పట్టించుకోవడం లేదంటూ తీవ్రస్థాయలో విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం మరమ్మతులకు గురైన 108 వాహనాల గురించి కూడా పట్టించుకోని దుర్భరమైన పరిస్థితి కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. 108 సిబ్బంది ఇలాంటి చేతివాటానికి ప్రదర్శితం చేస్తున్న వారు నిమ్మకు నీరెత్తన్నట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాలలో ప్రమాదాలకు గురవుతున్న, అసలు ప్రారంభం కాకుండా వ్యవహరిస్తున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదు.

## పుట్టపర్తి పట్టణంలో
# పొంగిపొర్లుతున్న మురుగునీరు





**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వీధి చివరిలో మురుగునీరు చాంబర్ వ్యర్థాలతో కూరుకుపోయి ప్రధాన రహదారిపై పొంగిపొర్లుతున్నాయి. ఆది వారం ఆ వీధి చిన్నపాటి కుంటని తలపించింది. వాహనదారులకు, బాటసారిలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. అదేవిధంగా పట్టణంలో ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో గుట్టలు గుట్టలుగా పేరుకు పోయింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఇలా రోడ్డుపై మురుగునీరు చెత్తాచెదారం పెరిగిపోవడం వల్ల దోమలు ఉత్పత్తి చెంది ప్రమాదం ఉందన్నారు. గతంలో అధికారులు పలుమార్లు మరమ్మత్తులు చేసినప్పటికీ మళ్లీ యధావిధిగా ఆ వీధిలో మురుగునీరు పొంగి పొర్లతున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నామన్నారు. ఈ నెల 23న సత్యసాయి జయంతి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో ఇలా మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో అసభ్యకరంగా ఉందన్నారు. గతంలో బాబా జయంతి వేడుకలకు రెండు నెలల ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని తగిన నిధులతో పుట్టపర్తి పట్టణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే వారన్నారు. ప్రస్తుతం 20 రోజులు మాత్రమే మిగిలి ఉందని ఇప్పటికీ కూడా అధికారులు ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టలేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి పర్యాటకులకు పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా బాబా జయంతి వేడుకలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## అదనపు కట్నం కేసు పెట్టి
# వేధిస్తున్నారు..
### - బాధితుడు తీవ్ర ఆవేదన




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో భోగం చంద్రశేఖర్ అనే వ్యక్తి మీడియా సమావే శాన్ని నిర్వహించారు. తాను 9 ఏళ్ల క్రితం గంగా మహేశ్వరి అనే మహిళను వివాహం చేసుకున్నానని అయి తే ఆమె వద్ద ఉన్న బంగారం గురించి అడిగినం దుకు దాని గురించి చెప్పకుండా అదనపు కట్నం కేసు నమోదు చేసి తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోం దని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

9 ఏళ్ల క్రితం ఆమెను వివాహం చేసుకొని 14.5 తులాల బంగారం ఆమె వద్ద ఉందని తెలిపాడు. తమకు అవసరం ఉండి ఉన్న బంగారం ఇవ్వమని అడిగినందుకు రోజులు గడిపిన ఆమె తమ తల్లిదండ్రుల వద్ద ఉందని కొన్ని రోజులపాటు దాటి వేసిందన్నారు. అయితే ఒక్కసారిగా తనపై తన తల్లిదండ్రులపై తాము అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నామంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధారంగా తమపై అక్రమంగా కేసులు పెట్టి తీవ్ర మానసిక వేధింపులకు గురిచేస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమకు సంబంధించిన కంగారును ఆమె ఇష్టానుసారంగా వ్యవహరించి ఏమి చేసిందో సమాధానం చెప్పలేక ఇలాంటి వ్యవహారానికి ఆమె తమను బాధ్యులను చేసి తీవ్రంగా మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్చ్.. కొనలేం.. తినలేం..!

» మొదటి పేజీ తరువాయి

ఆదివారం జరిగే కాయగూరలు మార్కెట్లో ప్రతి కూరగాయల అంగళ్ళ వద్ద కూరగాయల మార్కెట్ వచ్చిన ప్రతి మహిళ అంటున్న మాట...రోజువారీ వంటల్లో వాడే టమాటా, పచ్చిమిర్చి, వంకాయ.. లాంటి వారి ధరలు సైతం ఆకాశాన్ని అంటుతున్నాయి. ధరలను అదుపు చేయాల్సిన అధికారులు మాత్రం కన్నెత్తి చూడని పరిస్థితి ఏర్పడిందని ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి .మార్కెట్లో దళారులకు, కింద స్థాయి వ్యాపారస్తులకు ఈ వ్యాపారం ద్వారా గిట్టుబాటు అవుతుంది. కానీ పంట పండించిన రైతుకు ఏమాత్రం ధర లభించక... పెట్టిన పెట్టుబడులు, కూలీ లకు కూడా గిట్టుబాటు లేక అప్పులపాలవుతున్న పరిస్థితి ఏర్పడింది. గత కొన్ని రోజుల కిందట తుఫాన్ కారణంగా కూరగాయల పంటలు అపార నష్టం వాటిల్లింది. కాయగూరలు పంటలన్నీ నీటితో మునగడంతో పంట దిగుబడి తగ్గి వారపు సంతకు సరుకు తక్కువ రావడం కారణంగా కూరగాయల ధరలు కొండెక్కాయి. దీంతో ప్రజలు ఏమి కొనాలి... ఏమి తినాలి.. అనే అలోచనలో పడే విధంగా కూరగాయల ధరలు మండిపోవడంతో పేద, మధ్య తరగతి వారి జేబులకు చిల్లు పడ్డట్టయింది.. కూరగాయల అంగడికి పోతే టమోటా 50 రూపాయలు నుండి 60 రూపాయలు వరకు, పచ్చిమిర్చి ఒక రకదా ఒక రకం ధర నూరు రూపాయలు రెండో రకం 80 రూపాయల అమ్ముతున్నారు. ఇక వెల్లుల్లి ,వంకాయల ధరలు చెప్పనవసరం లేదు. చాలాకాలం నుండి వెల్లుల్లి తినడం ఇండ్లల్లో మర్చి పోయారు.ఆకుకూరలు కొనాలన్నా కట్ట దాదాపు రూ.20 వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ఐదు రూపాయల కొత్తిమీర కట్ట ఇచ్చేవారు. ఇవే కాకుండా మెంతాకు, పలకలాకు, గోంగూర ఏది మాట్లాడిన 20 రూపాయలకు పైమాటే.... ఉప్పు పప్పు వంట నూనెలు ధరలు మాట చెప్పనవసరం లేదనుకొండి. సాధారణ ప్రజల రోజువారీ బడ్జెట్ పెరిగిపోయింది. ఆదాయం మాత్రం లేదు. కాయగూరలు రేట్లు పెరగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇంకోరకంగా సరుకు తక్కువ రావడం వల్ల ధరలు పెంచే క్రమంలో కూరగాయల వ్యాపారస్తులు చేతివాటం చూపుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. పేద మధ్య తరగతి కుటుంబాలు కూరగాయల దుకాణాల దగ్గరకి వెళ్తే గతంలో రూ. 100లకు కుటుంబానికి సరిపడే కూరగాయలు వచ్చేది. ప్రస్తుతం రూ.100 కాగితం విలువ లేకుండా పోయింది. కూరగాయల దుకాణాల వద్ద ఎందుకు ఇంత ధరలు పెరిగాయని అంగళ్ళ వారిని అడిగితే.... పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలు మహిళలు చెబుతున్నారు. ఏమి కావాలన్నా ఇబ్బందికరంగా మారింది. వ్యాపా రులు కొరత కారణంగా ధరలు పెరిగాయని వినియోగదారులకు చెప్పి చేతులు దులుపుకునే పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా కూరగాయల ధరలు అందరికి అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు వేడుకుంటున్నారు.

# బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

» మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక పూజలు జరిపి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సూర్యనారాయణ స్వామిని దర్శించుకునేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదిత్యున్ని ఆదివారం సూర్యుడు ఉదయిస్తున్న సమయాన దర్శించుకుని తైలాభిషేకం జరిపి , విశేష పూజలు ఆచరిస్తే ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల విశ్వాసం. అందుకే స్వామి దివ్య దర్శనం కోసం ప్రతి ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు విశేషంగా తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ఆనవాయితీ. సూర్య దేవాలయం చెంతనే కొలువు దీరిన మహా శివునికి అర్చకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. లింగ రూపంలో వెలసిన పరమేశ్వరునికి ఉదయాన్నే రుద్రాభిషేకం, పుష్పాలంకరణ, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తునికి మహాశివుని దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

# నకిలీ పట్టాలతో మోసం చేస్తున్న వ్యక్తి అరెస్టు



» మొదటి పేజీ తరువాయి

చేసినట్లు వెల్లడించారు. షామీర్ భాష నుండి 301 దొంగ పట్టాలు, 168 దొంగ జిరాక్స్ పట్టాలు, ఇతర మండలాలకు చెందిన 32 పట్టాదారు పాస్ పుస్తకాలు, వాటితోపాటు వివిధ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ముద్దాయి మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా ప్రధాన అనుచరు డని, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా హయాంలో నాగిరెడ్డిపల్లి వద్ద రైల్వే ట్రాక్ పక్కన సర్వే నెంబర్ 1022, 931-1 లలో ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయగా అందులో కొన్ని పటాలు పంపిణీ చేసి మిగిలిన పట్టాలను తన వద్దనే ఉంచుకు న్నట్లు తెలిపారు. 120 మంది వద్ద నుంచి రూ. 30 వేలు 50 వేల వరకు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఇదే కేసులో కదిరి పూర్వపు ఆర్ ఐ మున్వర్ భాష, కదిరి పట్టణానికి చెందిన పరికి షామీర్ భాష, కొలిమి హర్షద్ లు ప్రధాన సూత్రధారులని తెలిపారు. నకిలీ పత్రాలు తయారు చేయడంలోనూ, వాటిని నిజమైన నవిగా వినియోగించడంలో కదిరి పూర్వపు ఆర్ఐ మున్వర్ భాషా ది కీలకపాత్ర అని సిఐ వెల్లడించారు. ఆర్ఐ, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, ప్రధాన సూత్రధారులను అరెస్టు చేయడానికి ప్రత్యేక టీమ్ ను సైతం ఏర్పాటు చేసినట్లు సిఐ వివరించారు. ఈ కేసులో మరికొందరు ముఖ్యమైన వారి పాత్ర ఉందని లోతుగా విచారించాల్సి న అవసరం సైతం ఉందన్నారు. అరెస్టు చేసిన షామీర్ భాషను అనంతపురం లోని ల్యాండ్ గ్రాబింగ్ కేసుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరపరచగా 14 రోజులు జుడిషియల్ రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ముద్దాయిని కదిరి సభ్యులకు తరలించి నట్లు వివరించారు. కేసు మరింత లోతుగా విచారించాల్సిన అవసరం ఉందని తిరిగి ముద్దాయి షామీర్ భాషను పోలీస్ కస్టడీలోకి తీసుకుంటామని సీఐ తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు అన్నదాన కార్యక్రమం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని 29వార్డు కౌన్సిలర్ కోట సుశీలమ్మ, లక్ష్మీరెడ్డి దంపతులు కలసి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి ఆదివారం లాగే ఈ ఆదివారం కూడా సుమారు 200 మంది పేషెంట్లకు ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి వారి మనోభావాలకి అనుగుణంగా సేవా, సహాయక, అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి. ప్రతాప్ రెడ్డి జయరామిరెడ్డి. నారాయణస్వామి పాల్గొన్నారు.

# అనంతపురం డివిజన్ రెవిన్యూ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక కృష్ణ కళామందిర్లో అనంతపురం డివిజన్ రెవెన్యూ అసోసియేషన్ 2024-27 కాల పరిమితికి ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికలలో అనంతపురము డివిజన్ రెవెన్యూ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నికయింది. నూతన అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాసమూర్తి , అసోసియేట్ ప్రెసిడెంట్ రజాక్ వలి, సెక్రటరీ పి.నారాయణస్వామి ,ట్రెజరర్ ఏ మంజునాథ్, వైస్ ప్రెసిడెంట్లు గా సూర్య ప్రతాప్, బాలమ్మ, కరుణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీప్ కృష్ణ, జాయింట్ సెక్రటరీ లు దివాకర్ రెడ్డి ,నాగేంద్ర, శ్రీనాథ్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా శింగనమల తహసిల్దార్ బ్రహ్మయ్య వ్యవహరించారు. నూతన అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అనంతపురం డివిజన్ పరిధిలో పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ పోరాడుతుందని, ఉద్యోగులకు అండగా ఉంటుందని వారు తెలియజేశారు.

# అనంత ప్రీమియర్ లీగ్‌లో సత్తా చాటిన తాడిపత్రి జట్టు

## -4 ఇంట 3 విజయాలతో విజయ దుందుభి





**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి, స్థానిక తాడిపత్రి జూనియర్ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా ఆర్డీటీ ఆధ్వర్యంలో అండర్ - 12 మిక్స్ జెండర్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న విషయం విదితమే. అందులో భాగంగా తాడిపత్రి జట్టు ఆదివారం గుంతకల్లు, అనంతపురం తపోవనం జట్లతో తలపడింది. ఉదయం, మధ్యాహ్నం జరిగిన రెండు మ్యాచ్ లలో తాడిపత్రి జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. గుంతకల్లు మ్యాచ్ పై 140 పరుగులు, అనంతపురం తపోవనం జట్టు పై 128 సాధించింది. అయితే రెండు జట్లు ఏదిశలోను తాడిపత్రి జట్టుకు గట్టి పోటీ ఇవ్వలేక పోయాయి. దాదాపు రెండు జట్ల పై 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే విజయం వెనుక 9 సంవత్సరాల అమ్మాయి ఆఫ్రిన్ తాజ్ ఒంటరి పోరుతో ఉదయం మ్యాచ్ లో 70 పరుగులు సాధించి నాటౌట్ గా నిలిచింది. అనంతరం మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ 9 సంవత్సరాల అబ్బాయి కార్తీక్ తుదికంటా పోరాడి 78 పరుగులు సాధించి నాటౌట్ గా నిలిచాడు. చిన్న వయసులోనే పరిపక్వత సాధించి తమ జట్టు ను విజయ తీరాలకు చేర్చిన యువ కిషోరాలను జిల్లాలోని ఆర్డీటి సబ్ సెంటర్ కోచ్ భార్గవ్, సీనియర్ కోచ్ సాధిక్ వలి, ఏటిఎల్ లలిత లు అభినందించారు. మొత్తంగా ఈ గ్రూపులో తాడిపత్రి, బుక్కరాయసముద్రం, గుత్తి, గుంతకల్లు, తపోవనం (అనంతపురం) జట్లు లీగ్ పద్ధతిలో తలపడ్డాయి.

# ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

## ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పామిడి మండలంకు చెందిన మన శివ అనే వ్యక్తి అనారోగ్యంతో ఈ ఏడాది సెప్టెంబర్ 2న పాములోని ఆరోగ్య హాస్పిటల్ కి వెళ్ళగా, అక్కడ ఎంబిబిఎస్ వైద్యుడు అందుబాటులో లేక ఆర్.ఎం.పి డాక్టరు శివకు ఇంజక్షన్ వేశాడని, దీంతో శివకు కాలుకు ఇన్ఫెక్షన్ సోకి ఆరోగ్యం దెబ్బతిని, పరిస్థితి చాలా సీరియస్ కావడంతో బెంగుళూరులోని సెయింట్ జాన్ హాస్పిటల్ లో అడ్మిట్ అయి చికిత్స పొందారని తెలిపారు. దాదాపు పది లక్షల వరకు ఖర్చు చేయించారని, అయినప్పటికీ పరిస్థితి విషమంగానే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పేద రోగుల ప్రాణాలతో ప్రైవేట్ ఆస్పత్రులు చెలగాటమాడుతూ, ఇష్టారాజ్యంగా వైద్యం అందిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోగికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టరేట్లో స్పందనలో అర్జీ ఇచ్చిన ఇంతవరకు ఆరోగ్య ఆసుపత్రి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, రోగికి ఇలాంటి న్యాయం జరగలేదని, సాక్షాత్తు జిల్లా కలెక్టరేట్ స్పందనలోనే అర్జీకే న్యాయం జరగకపోతే, బాధితులకు ఎవరు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. తక్షణమే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి రోగికి నకిలీ వైద్యం అందించిన ఆరోగ్య ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకొని, బాధిత రోగికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఆశ్రమం విద్యార్థులకు నిత్య సురభి సహాయం..

## నిత్యావసర వస్తువులు పంపిణీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో స్థానిక కోవూరు నగర్ లోని ఎయిమ్ ఫర్ సేవ బాలుర ఛాత్రాలయంలో ట్రస్ట్ సభ్యులు రఘునాథ్ వర్ధంతిని పురస్కరించుకొని వారి జ్ఞాపకార్థం ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు ఏడు రకాల నిత్యవసర వస్తువులు, విద్యా సామాగ్రి, బియ్యం ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి సౌదామణి, వారి కుటుంబ సభ్యులు సహకరించారన్నారు. అలాగే ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి తెలిపారు. ఇక్కడ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమంలో సౌదామణి, చక్రపాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అనంత ఆధ్యాత్మికం..

## చిద్విలాసరూపుడు కూడేరు జోడు లింగాల సంగమేశ్వరుడు..

**16వ శతాబ్దంలో స్వయంభువులై వెలసిన శివపార్వతులు..**

**గర్భాలయంలో ఒకే పానపట్టంపై జోడు లింగాల దర్శనం..**

**ఆలయ ప్రాంగణంలో రెండు ధ్వజస్తంభాలు..**

**నాగ దోషాల నివారణకై నాగ ప్రతిమల ప్రతిష్టాపన..**

**కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు.. స్వామివారి దర్శనానికి బారులు తీరుతున్న భక్తజనులు..**



సర్ప రూపంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరుడు..





ఒకే పానపట్టంపై లింగ రూపంలో దర్శనమిస్తున్న శివపార్వతులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కూడేరు గ్రామంలో వెలసిన జోడు లింగాల సంగమ్మ, సంగమేశ్వర స్వామి భక్తుల కొంగు బంగారంగా విరాజుల్లుతున్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా 16వ శతాబ్దంలో స్వయం భూవులై శివపార్వతులు చిద్విలాస రూపంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. సహజంగా ఏ దేవాల యంలో అయినా ఒక ధ్వజస్తంభం ఉంటుంది.



ఆలయ ప్రాంగణంలో రెండు ధ్వజ స్తంభాలు

అయితే ఇక్కడ రెండు ధ్వజ స్తంభాలు ఉండడం విశేషం. ఒకటి 16వ శతాబ్దంలో నిర్మించిన రాతి ధ్వజస్తంభం కాగా.. మరొకటి కలపతో నిర్మించి, ఇత్తడి తొడుగు తొడిగిన మరో ధ్వజస్తంభాన్ని ఈ దేవాలయంలో చూడవచ్చు. దాదాపు 180 అడుగుల లోతు నుంచి జోడు లింగాలు ఉద్భవించినట్లు ఆలయ చరిత్ర చెబుతోంది. ఒకే పానపట్టంపై జోడు లింగాల దర్శనం పూర్వజన్మ సుకృతమని భక్తకవుల ఉద్బోధ. 11 ప్రదక్షిణలు చేసి స్వామివారిని మనసారా స్మరిస్తే.. కోరిన కోరికలు తీరుతాయని ప్రతితి. ఆలయ గర్భగుడిలోకి ప్రవేశం చగానే ఎడమ వైపున విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడు భక్తులకు దర్శనం ఇస్తాడు. అక్కడి నుంచి జోడు లింగాల దర్శనం చేసుకున్న తర్వాత నయన మనోహర రూపంలో నందీశ్వరుడు సాక్షాత్కరిస్తాడు. అలాగే ఆలయ ప్రాంగణంలో నాగ దోషాలను తొలగించేందుకు సర్ప రూపంలో సుబ్రమ ణ్యేశ్వర స్వామి కొలువై ఉన్నాడు. భక్తుల కోరిక మేరకు దేవాలయంలో అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఉంచారు. యావత్ శివ కుటుంబం ఒక్కచోటన ఉండడం.. ఒకే పానపట్టంపై శివపార్వతుల దర్శనం అద్భుతం అమోఘం. సకల శుభాలను చేకూర్చే జోడు లింగాల సంగమ్మ సంగమేశ్వర స్వామి ని దర్శించుకుని స్వామి వారి కృపనకు పాత్రులు కావాలని కోరుతున్నారు ఆలయ అర్చకులు.



గర్భాలయ ప్రాంగణంలో గణేశుడు..

శివ శివం అనరాదా.. శివనామం చేదా.. శివుని స్మరించుడి జనులారా.. శివుని భజించని బ్రతుకది, యేలా.. అని, అలతి అలతి పదాలతో పరమార్థం బోధించినట్లుగా శివనామస్మరణ.. శివార్చన.. ఈ రెండు మానవ మార్తులకు వరాలు. జీవితను సార్థకం చేసుకునేందుకు అనివార్యాలు. ఓం నమశ్శివాయ..

### కార్తీక మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు..

**ఆలయ ఈవో సాకే రమేష్ బాబు..**

కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకొని కూడేరు జోడు లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో రమేష్ బాబు తెలిపారు. ముఖ్యంగా కార్తీక సోమవారాలు, మాస శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు.





## సాయిబాబా స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

### – సంస్మరణ సభలో వక్తలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రొ. సాయిబాబా పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. నగరంలోని ఎన్జీవో హోమ్‌లో ప్రొ.సాయిబాబా సంస్మరణ సభ కెవిన్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు కృష్ణా కళామందిర్ నుండి ఎన్జీవో హోమ్ వరకు సీపీఎంఎల్ న్యూడెమొక్రసి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి సాయి బాబా అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. ముఖ్య అతిథు లుగా హాజరైన ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ కుమార్, మానవ హక్కుల వేదిక రెండు రాష్ట్రాల సమన్వయకర్త చంద్రశేఖర్ ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అమలా పురం అనే గ్రామంలో 1967 జూలై 24న సాయిబాబా జన్మించారని,తన ఐదో ఏటనే పోలియోతో రెండు కాళ్లు పోగొట్టుకున్నాడని, తల్లి సహాయంతో అంగవైకల్యాన్ని, కుటుంబ ఆర్థిక వ్యవస్థను అధిగమిస్తూ అత్యంత ప్రతి భావంతుడుగా ఎదిగాడన్నారు. తన 28 ఏటా హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశించి విద్యార్థి, ఉద్యమాల ప్రభావంతో ప్రజా జీవితాలపై తొంగిచూశాడ న్నారు. ఆదివాసీలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడడన్నారు. ఆపరేషన్ గ్రీన్ హంట్ కు వ్యతిరేకంగా చనిపోయేంతవరకు చివరి



వరకు సాయిబాబా అలుపెరగని ప్రచారం చేశారని కొనియాడారు. 2014లో ఆదివాసులతో పాటు సాయి బాబా లాంటి వ్యక్తులపై ఊపా లాంటి క్రూర చట్టాలను బనాయించారన్నారు. 2017 మార్చి 7 న కోర్టు నేర రుజు లేకపోయినా సాక్షా దారాలు లేకపోయినా అత్యంత దుర్మార్గంగా సాయిబాబా, మరోనలుగురిపై యావత్ జీవ కారాగార శిక్ష ,10 సంవత్సరాల శిక్ష విధించిందన్నారు. ఈ కేసులో అప్పిలపై తీర్పు రావడాని హైకోర్టుకు ఐదు సంవత్సరాలు సమయం పట్టిందన్నారు. ఈ విధంగా సాయిబాబా దాదాపు ఏడు సంవత్సరాల పాటు అండా సెల్లో బంధించబడ్డాడన్నారు. చివరకు సాయిబాబా తల్లి మరణిస్తే చూడ్డానికి కూడా కోర్టు పెరోల్ నిరాకరించిం దన్నారు. చివరకు నాగపూర్ బెంచి 2024 మార్చి సాయిబాబా తదితరులను నిర్దోషులు గా తీర్పు విధించిందన్నారు. చివరకు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత అక్టోబర్ 12న ప్రొ.సాయిబాబా మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక ఉద్యమానికి పోరాడటమే సాయిబాబాకు నిజమైన నివాళు లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ జిల్లా సహాయ కార్యదర్శి జిసి ప్రకాష్, సీఎల్సీ జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, ఏఐకెంఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వీరేంద్ర, అరుణోదయ సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూషణ చంద్రప్ప, పట్టణ పేదల సంఘం అధ్యక్షుడు వీరనారపప్ప, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యేసు రత్నం, ఏఐఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన్న, ఎస్సీ,ఎస్టీ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి,సామాజిక న్యాయ ఉద్యమ వేదిక అధ్యక్షులు దాసరి ఆదినారాయణ, మహిళా సంఘాల సభ్యులు,వివిధ ప్రజా ఉద్యమాల కార్యకర్తలు ,కళాకారులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమసేవ అవార్డు అందుకున్న విజయసాయికుమార్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అరికపూడి పూర్ణచంద్రరావు ఫౌండేషన్ వారు ఈ దినం హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలిలోఏర్పాటు చేసినటు వంటి ఏర్పాటు చేసినటువంటి లైన్ ఏ కృష్ణకుమారి స్మారక జాతీయ పురస్కార అవార్డును ఈ దినం లిసాయి ట్రస్ట్ అధ్యక్షులు విజయ సాయి కుమార్ ట్రస్ట్ ఫౌండర్ దాదాపు 200 కోట్ల రూపాయలు దానం చేసినటువంటి లయన్ డాక్టర్ విజయకుమార్ హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రజినిలి అనంతపురం చెందిన కవి రచయిత స్వచ్ఛంద సంస్థల ఫోరం అధ్యక్షులు బిక్కి కృష్ణ హైదరాబాద్ ఐజి రమణ కుమార్ ఐపిఎస్ ఆంధ్రప్రభ ఎడిటర్ శర్మ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ నరసింహప్ప చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్న విజయ సాయికుమార్ నగర ప్రముఖులు రాజకీయ నాయకులు సేవా సంస్థలు అభినందించాయి.

# మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట పరామర్శ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదివారం మండలం లో పర్యటించి వైసీపీ కార్యకర్తలను, నాయకులను పరామర్శించారు. తుమ్మల కుంట్ల పల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తిరుపాలు నాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ఒడిసి శ్రీ విజ్ఞాన్ సీబీఎస్ఈ పాఠశాల కరస్పాండెంట్ మస్తాన్, గృహప్రవేశం కార్యక్రమానికి అప్పట్లో రానందున నూతన గృహాన్ని సందర్శించారు. అనంతరం ఒడి సి కి చెందిన టీఎస్, మహబూబ్ బాషా, కుమార్తె, వివాహమైం దున అల్లుడు వారిని పలకరించి ఆశీర్వదించారు. మరల ఎస్సీ కాలనీలో మృతి చెందిన దొడ్డప్ప మృతునికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు, ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజు నాయుడు, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, మధు, తుమ్మల షామీర్ భాష, హనుమంత రెడ్డి, సర్పంచ్ గోవిందు, కోళ్ల కృష్ణారెడ్డి, సూరి, లక్ష్మారెడ్డి, ఎగువ చెర్లోపల్లి గ్రామంలో పలువురు వైసీపీ నాయకుల కుటుంబాలను పరామర్శించారు.

# అవినీతిరహిత సమాజంకోసం యువత కృషి చేయాలి

అనంతపురము రూరేల్ మేజర్ న్యూస్ : నగరంలోని నెహ్రూ యువ కేంద్రం సమావేశ భవనంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకుని యువతకు క్విజ్ పోటీలను ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ నాయకలు సతీష్,జాతీయ యువజన అవార్డు గ్రహీత, నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధి బిసాతి భరత్, సెంట్రల్ యూనివర్సిటి ఫ్యాకల్టీ డాక్టర్. ఓ. ప్రణతి, మానసిక వైద్య నిపుణులు డాక్టర్. గరుగు బాలాజీ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం ప్రతి యువత కృషి చేయాలన్నారు. నేటి యువత ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో ఉద్యోగులుగా స్థిరపడతారని, అవినీతి పై పోరాడి అవినీతి రహిత సమాజం కోసం పాటు పడాలన్నారు. ప్రతి ఒక్కరూ విజిలెన్స్ టోల్ ఫ్రీ నంబర్ పై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. లంచం తీసుకునే వాళ్ళు ఎంత అవినీతి పరులో లంచం ఇచ్చే వాళ్ళు అంతకన్నా అవినీతి పరులు అని పేర్కొన్నారు. యువత అవినీతి పై పోరాడేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం యువతకు క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన యువతకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక , మెడల్ ను బహూకరించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువ కార్యకర్త జి. నందిత, ప్రగతి పథం యూత్అసోసియేషన్ కార్యదర్శి వై.పవన్,ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులుప్రిసిల్లా, వై. దేవహర్ష,ఎర్రిస్వామి, కార్తీక్, అభిలాష్ ,యువతి, యువకులు పాల్గొన్నారు.



విజిలెన్స్ వారోత్సవాలపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన యువతతో నెహ్రూ యువకేంద్రం ప్రతినిధులు

## ఎమ్మెల్యే కందికుంట సహకారంతో..

# కదిరి మున్సిపాల్టీని అభివృద్ధిలో నెం.1గా నిలపడమే లక్ష్యం

- నిత్య కృషీవలుడు.. కమిషనర్ - ప్రజలు సైతం తోడ్పాటుకు ముందుకు రావాలి - స్వచ్ఛ కదిరికి కృషి
- వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు - కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్



**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహకారంతో కదిరి మున్సిపాల్టీని రాష్ట్ర స్థాయిలో నెంబర్ మున్సిపాల్టీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. కదిరి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకొన్నప్పటి నుండి పట్టణాభివృద్ది కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు. పట్టణంలోని 36వార్డులలో మెరుగైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో పాటు స్వచ్ఛ కదిరికి తీర్చిదిద్దడానికి విశేషంగా కృషి చేస్తున్నారు. ఎక్కడైన చెత్త పేరుకుపోయినట్లు ఫిర్యాదు చేస్తే వెంటనే అక్కడ పారిశుద్యాన్ని కార్మికుల ద్వారా తొలగింప చేస్తున్నారు. అలాగే ప్రతి రోజూ పట్టణంలో తాగునీటి సరఫరా చర్యలు చేపట్టారు. వర్షా కాలం సందర్భంగా పేదలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించేలా అధికారుల ద్వారా తగు చర్యలకు మున్సిపల్ కమిషనర్ కృషి చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో అక్రమంగా వేసిన లేఔట్లను తొలగింప చేయడం, ఎలాంటి అనుమతులు లేకుండా లేఔట్లు వేస్తే వారిపై చర్యలు తీసుకొంటున్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహకారంలో పట్టణ చుట్టు ప్రక్కల ప్రభుత్వ భూములలో వేసిన పునాదులను తొలగింప చేసి, స్వాధీనం చేసుకొన్నారు. అలాగే పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బంక్ పెట్టుకొని ట్రాఫిక్ సమస్యకు కారణమవుతుండగా.. వాటిని తొలగింప చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కూడళ్లలో ట్రాఫిక్ సమస్య తీరడంతో పట్టణ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. 36 వార్డుల పరిధిలో రోడ్ల మరమ్మత్తులు, సిమెంటు రోడ్లు నిర్మాణం చేపడుతున్నారు. పట్టణంలో ప్రతి కూడలిలో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకొన్నారు. అలాగే ప్రజలకు నిత్యం కార్యాలయంలో కమిషనర్ అందుబాటులో ఉంటూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న వార్డు సచివాలయాలను పర్యవేక్షిస్తూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి న్యాయం జరిగేలా కమిషనర్ చర్యలు తీసుకొంటున్నారు. మున్సిపల్ కార్మికులు తమ విధులను సక్రమ నిర్వహణకు మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టారు. కార్మికుల సమస్యలు సైతం పరిష్కారానికి చొరవ చూపుతుండడంతో కార్మికులు సైతం ఉత్సాహం గా విధులు కొనసాగిస్తున్నారు. కమిషనర్ ఇచ్చిన పిలుపుతో ఉద్యోగులు సైతం స్వచ్ఛా కదిరికి కోసం కృషి చేయడం జరుగుతోంది. మున్సిపాల్టీలో పన్నులు పేరుకుపోగా.. కమిషనర్ కిరణ్‌కుమార్ ప్రత్యేక శ్రద్ద తీసుకొని సిబ్బంది ద్వారా పన్నులు చెల్లింపు కృషి చేస్తూ మున్సిపల్ ఆదాయాన్ని పెంచడం జరుగుతోంది. పురపాలక సంఘంలో మెప్మా ఆధ్వర్యంలో పీఎం స్వానిధి ద్వారా పేదలు వ్యాపారాలు చేసుకొనేం దుకు రుణాలు మంజూరు చేయించి, ఆపై రివకరీ చేయడంపై రాష్ట్రస్థాయిలో రాష్ట్ర మంత్రి నారాయణ చేతులమీదుగా కదిరి మున్సిపాల్టీ అవార్డు రాగా.. ఆ ఘనత కూడా మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్‌కే దక్కింది. పట్టణాభివృద్ధి కోసం నిరంతరం కమిషనర్ శ్రమిస్తున్నారని పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రానున్న రోజులలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహాయ సహకారాలలో కదిరి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కృషి చేస్తా

## - ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చెరుకూరి గంగయ్య

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్పూరి వాండ్ల పల్లి చెందిన చెరుకూరి గంగులయ్యకు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా రెండోసారి ఎంపికయ్యారు. ఆదివారం హిందూపురంలో సరిగమ ఫంక్షన్ హాల్ నందు ఎస్సీ, ఎస్టీ కుల సంఘాలు, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ , రాష్ట్రీయ హిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనముతో పాటు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ నేషనల్ చైర్మన్ ఫౌండర్ సింగమల వెంకటరమణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు చెరుకూరి గంగులయ్య చేస్తున్న సేవలకు గుర్తుగా రెండోసారి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా అవకాశం దక్కిందన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు కోట కొండ కిష్టప్ప మాట్లా డుతూ కదిరి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీల సమస్యలపై అనేక మార్లు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాల అందించడంతోపాటు వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లారన్నారు. అనంతరం చెరుకూరి గంగయ్య కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మైంట



రింగ్ కమిటీ సభ్యులు చెరుకూరు గంగయ్య మాట్లాడుతూ నాకు ఈ అవకాశం అందించిన కలెక్టర్ కు, ఎస్సీ ఎస్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి నాగేంద్ర, రాజప్ప, కిష్టప్ప, ముత్యాలప్ప, స్వామి , నందకుమార్, శివకుమార్, గోవిందప్ప, నరేష్ మూర్తి, పలు కుల సంఘాల అధ్యక్షులు, ఉద్యోగ సంఘాల అధ్యక్షులు తది తరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగుల డివిజనల్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, :** కృష్ణ కళామందిర్ లో 2024-27 కాలానికి అనంతపూర్ డివిజన్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అనంతపూర్ డివిజన్ అసోసి యేషన్ ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి , అసోసియేట్ ప్రెసిడెంట్ రజాక్ వలి, సెక్రటరీ పి.నారాయణస్వామి ,ట్రెజరర్ ఏ మంజునాథ్, వైస్ ప్రెసిడెంట్లు సూర్య ప్రతాప్, బాలమ్మ, కరుణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీప్ కృష్ణ, జాయింట్ సెక్రటరీ లు దివాకర్ రెడ్డి నాగేంద్ర, శ్రీనాథ్ లు ఎన్నికయ్యారు. సింగనమల తహసిల్దార్, బ్రహ్మయ్య , ఎలెక్షన్ ఆఫీసర్ గా వ్యవహరించారు.



# త్వరలో నూతన పెన్షన్లు పంపిణీ : మంత్రి సవిత

**-రొద్దంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు భూమి పూజలో పాల్గొన్న మంత్రి**
**-ఎన్టీఆర్‌తోనే బడుగులకు రాజ్యాధికారం**
**-మండల కేంద్రాల్లో టీడీపీ కార్యాలయాల నిర్మాణం**
**- మంత్రి సవిత**





**రొద్దం, మేజర్ న్యూస్ :** త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. నియోజక వర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఆదివారం రొద్దం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. బడుగుల బాంధవుడైన అన్నఎన్టీఆర్ విగ్రహానికి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొనడంతో తన జన్మధన్యమైందన్నారు. బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన విగ్రహాలను నియోజక వర్గ వ్యాప్తంగా మండల, పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. టీడీపీ పార్టీ కార్యాలయాలను కూడా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**త్వరలో నూతన పింఛన్లు మంజూరు :** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. రూ.25 కోట్లకుపైగా నిధులతో నియోజక వర్గ వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. రొద్దం మండలంలో ఎంజేపీ స్కూల్ ను రూ.22.50 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో రొద్దం మండల ఎంజేపీ స్కూల్ అప్పటి ఎమ్మెల్యే పార్థసారథి అనుమతులు, నిధులు తీసుకొచ్చారన్నారు. తరవాత వచ్చిన జగన్ పట్టించుకోకపోవడంతో, ఆ నిర్మాణం నిలిచిపోయిందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన నిధులు మంజూరు చేశారని కొనియాడారు.

మీ నమ్మకాన్ని పెంచేలా పనిచేస్తా : టీడీపీ సభ్యత్వ నమోదులో జిల్లాలో పెనుకొండ నియోజక వర్గాన్ని ముందంజలో ఉండేట్లు కార్యాకర్తలందరూ ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. రూ.100ల సభ్యత్వానికి రూ.5లక్షల ప్రమాద బీమా ఇచ్చేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నారన్నారు. రొద్దమంటేనే టీడీపీ అని టీడీపీ అంటే రొద్దమని అన్నారు. గత ఎన్నిల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిపించిన పెనుకొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు గారు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న చేనేత క్రికెట్ టోర్నమెంట్..



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 6వ తేదీ ధర్మవరం చేనేత క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు సంధా రాఘవ బ్రదర్స్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50వేల రూపాయలు, మూడవ బహుమతి 20వేల రూపాయలు, నాలుగవ బహుమతి పదివేల రూపాయలు విజేతలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ టోర్నమెంట్కు సహకరించిన దాతలైన చందు, జనార్ధన్, పురుషోత్తం, శశాంక్, చౌడయ్య, విశ్వనాథ్, మూర్తిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు అన్నం సాయినాథ్ సెల్ నెంబర్ 970065 3520కు గానీ, భరత్ కుమార్ 733771475 గాని, ఫయాజ్ 7780595596 గాని సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఫ్యాక్షన్ జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**-రౌడీషీటర్లు, పాతనేరస్థులకు సీఐ రెడ్డప్ప కౌన్సిలింగ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండా సత్ప్రవర్తన తో మెలిగి మీ జీవితాన్ని సన్మార్గం వైపు తీసుకెళ్లాలని టూ టౌన్ సిఐ రెడ్డప్ప పేర్కొన్నారు. ఆదివారం టూటౌన్ పరిదిలోని రౌడీషీటర్లు, పాతనేరస్థులకు టూటౌన్ పోలీస్టేషన్లో సీఐ రెడ్డప్ప ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా మీ ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంటుందని, ఎలాంటి గొడవల వెళ్లిన సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. క్షణికావేశాలకు వెళ్లి కేసుల్లో ఇరుక్కుని మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

## అధికారులు లేరు.. మట్టి దోచెయ్!!



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో చెరువు దగ్గర ఉన్న పెద్ద కొండలో గవర్నమెంట్ ఆఫీసు లేదు అధికారులు లేరు మట్టి దోశై అన్న చందంగా మట్టి మాఫియా జరుగుతుంది. మండల కేంద్రంలోని చెరువు దగ్గర ఉన్న పెద్ద కొండలో జెసిబి సాయంతో 10 ట్రాక్టర్లతో మట్టిని యదేచ్ఛగా తరలిస్తున్న వైనం కొనసాగుతోంది. సమయం చూసి సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా గతంలో పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయిన నిమ్మకు నీరెక్కినట్లు ప్రభుత్వ అధికారులు అవలంబించడం చాలా దారుణంన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జెసిపి సహాయముతో 10 ట్రాక్టర్లు తో మన్ను తరలించి సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా నాయకులు ఈ మట్టి మాఫియాను అరికట్టకపోతే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి జెసిపి ట్రాక్టర్లు పైన చట్టపరిమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి డిమాండ్ చేశారు. లేకుంటే దశలవారీగా మట్టి మాఫియా పై ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## మరిగమ్మదేవి ఆలయ అభివృద్ధి కోసం ఎంపీపీ రూ.50వేలు వితరణ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారి పక్కన వెలిసిన మరిగమ్మ దేవి ఆలయం అభివృద్ధికి మండల ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం 50వేల రూపాయలను ఆదివారం వితరణ అందజేశారు. మేజర్ పంచాయతీలు పాల ఏకిరి కుల దైవమైన మరిగమ్మ దేవి ఆలయ అభివృద్ధి కొరకు పాల ఏకిరి కుల సంఘం నాయకులు కోరగా అందజేసినట్లు ఎంపీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ వేణు, మధుసూదన్, అరుణ్ కుమార్, మారుతి, శ్రీకాంత్, మురళి, లక్ష్మారెడ్డి, మనీ, సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనపరచాలి

**- డాక్టర్ బైశాని మేఘన**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధను కనపరచాలని డాక్టర్ బైశాని మేఘన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్జీవో హెూం లో డయాబెటిస్పై అవగాహన కార్యక్రమాన్ని ధర్మవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థతోపాటు యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ, యువర్ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ బైసాని మేఘన దయా బెటిస్పై అవగాహన కల్పించడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. డాక్టర్ బైసాని మేఘన కూడా దయాబెటిస్పై పలు సూచనలను, తీసుకోవలసిన జాగ్రత్తలను, ఆరోగ్య సూత్రాలను వారు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ప్రమోటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 2టౌన్ పరిధిలోని తారకరామాపురం శివారులో రాబడిన రహస్య సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరాలపై ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప తన సిబ్బందితో వెళ్లి దాడులను నిర్వహించారు. అక్కడ పేకాట ఆడుతున్న ఆరు మందిని అరెస్టు చేయడంతో పాటు రూ.14,150లను నగదును స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని వారు తెలిపారు.

## 12వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

**-యూటీఎఫ్ డిమాండ్**




**ధర్మవరం మేజర్ న్యూస్:** 12వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రదానకార్యదర్శులుశెట్టిపి జయచంద్రారెడ్డి, సుదాకర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యూటీఎప్ ప్రాంతీయ కార్యాలయంలో ధర్మవరంఅర్బన్, రూరల్ కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుశెట్టిపి జయచం ద్రారెడ్డి, సుదాకర్లుహాజరయ్యారు. ఈ ఎన్నికలు మండల కమిటీల ఎన్నికల అధికారి రామకృష్ణనాయక్ అధ్యక్షతన నిర్వహించగా ఎన్నికల పరిశీలకులుగా మల్లేశు, పెద్దకోట్ల సురేశ్లు వ్యవహరించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్ష ప్రదానకార్యదర్శులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదునెలలు అవుతున్న ఇంతవరకు 12వ పీఆర్సీ ప్రకటించలేదన్నారు. ఉపాధ్యాయులకురూ.20వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, కేవలం రూ.350 కోట్లు చెల్లిం చారన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాఆలని, పీఆర్సీ కమిషన్ వేసి 1ఆర్ 30శాతం వెంటనే ప్రకటించాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాతపెన్సన్ విధానాన్ని అమలు చేయాలని, బకాయిలు ఉన్న పీఎఫ్, ఏపీజేఎల్ఏసీ చెల్లించాలని డిమాండ్ చేశారు.అర్బన్, రూరల్ కమిటీల ఎంపిక -ధర్మవరం పట్టణ అధ్యక్షప్రదానకార్యదర్శులుగా జింకాహరికృష్ణ,పోసా సాయిగణేశ్, ధర్మవరంరూరల్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా ఆంజనేయులు, జనార్దన్బాబులు ఎన్నికయ్యారు. అలాగే దర్మవరం పట్టణ గౌరవాధ్యక్షులుగా రామకృష్ణనాయక్, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, ఉ పాధ్యకురాలు లతాదేవి కోశాధికారి రామాంజినేయులు జిల్లా కౌన్సిలర్లుగా మేరివరకుమారి, మణిమాల, లక్ష్మయ్య,రాంప్రసాద్, ధర్మవరంరూరల్ గౌరవాధ్యక్షులుగా పూజారి విజయభాస్కర్, ఉపాధ్యక్షురాలుగా తులసి, ఉ పాధ్యక్షులు ఎం.వి వెంకటకిశోర్, కోశాధికారి అమర్నారాయణరెడ్డిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

## కార్యకర్త కుమారుడిని పరామర్శించిన మాజీ మంత్రి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చిన కార్యకర్త కుమారుడిని మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్‌నారాయణ పరామర్శించారు. మండలంలోని ఖాజాపురంకు చెందిన వైకాపా కార్యకర్త సురేశ్ యాదవ్ కుమారుడు హేమంత్ యాదవ్ ఆపరేషన్ చేసుకొని ఇంటికి వచ్చారన్న సమాచారం అందుకున్న శంకర్‌నారాయణ వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. కుమారుని ఆరోగ్యంపై ఆరా తీశారు. అనంతరం పట్టణానికి చెందిన వైకాపా నాయకుడు రంగారెడ్డి ఇంట్లో తీనేటి కార్యక్రమానికి హజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నాగేనాయక్, పాటూరి శంకర్‌రెడ్డి, సర్పంచ్ గంగప్ప, నర్సిరెడ్డి, అశ్వర్థరెడ్డి, ముసలిరెడ్డి, గోవిందరెడ్డి, రంగారెడ్డి, సమరసింహారెడ్డితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట



నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదివారం మండలం లో ఇటీవల ప్రమాదా లకు గురై ఇంటి వద్దనే ఉంటున్న వారిని వారి ఇంటి వద్ద కు వెళ్లి వారి కుటుంబ సభ్యుల ను, ప్రమాదానికి గురైన వారిని పరామర్శించి అధైర్యా పడకుండా ఉండాలని పార్టీ అన్ని విధాల కష్ట సమ యాల్లో ఉన్న వారిని ఆదుకుంటామని వారికి భరోసా కల్పించారు. నల్లమాడలో దాబా యజమాని ఆర్పిరెడ్డిని, దొన్నికోట, సుబ్బరాని పల్లి, గూడ మేకల పల్లి గ్రామాల లో పరిటించి పరామ ర్శించారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి కన్వీనర్ కే. సూర్యనా రాయణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షులు పోరకల రమణ నరసింహారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నరసింహమూర్తి, సాంబ శివారెడ్డి సురేందర్ రెడ్డి, షంషేర్ ఆయా గ్రామాల నాయకులు కార్య కర్తలు ఉన్నారు.

## కొక్కంటి క్రాస్‌లో టిడిపి సభ్యత్వ నమోదు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లి కార్జున, బూత్ కన్వీనర్ సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకం గా నిర్వహించిన సభ్యత్వ కార్యక్రమం పేద బడుగు బలహీన వర్గాలకు ఉపయోగ పడేలా బీమా సౌకర్యం కల్పించారన్నారు. ముఖ్యంగా సహజ మరణానికి అయితే రూ.10 వేలు ప్రమాదంలో గాయ పడితే రెండు లక్షల, ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయల వరకు బీమా అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కార్యకర్త ఉపయోగించుకుని సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సోంపల్లి నాగభూషణం, బూతు కన్వీనర్ సుబ్బయ్య, అంజనప్ప, దేవి, సోమశేఖర, రెడ్డమ్మ, అలివేలమ్మ, గంగమ్మ, కాంచన మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## పైపల్లి యువకుడు కర్ణాటకలో మృతి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లి గ్రామానికి చెందిన అభిషేక్ 20 కర్ణాటక లోని చిక్బల్లాపూర్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో శనివారం రాత్రి మృతి చెందాడు. వివరాలు పరిశీలించగా పైపల్లి గ్రామానికి చెందిన బాల ఏటన్న కుటుంబం గత 8 సంవత్సరాల క్రితం ఉపాధి కోసం బెంగళూరుకు వెళ్లి అక్కడే స్థిరపడింది. గత 20 రోజుల క్రితం కొత్త బండిని తీసుకున్న అభిషేక్ తన బావమరిది తో కలిసి బెంగళూరు నుండి సొంతూరు పైపల్లి గ్రామానికి దీపావళి పండుగ జరుపుకో వడానికి వస్తున్న తరుణంలో, చిక్బల్లాపూర్ సమీపంలోకి రాగానే స్కూటీ అదుపుతప్పి పక్కనున్న డివైడర్ కు ఢీకొట్టడంతో స్కూటీ నడుపుతున్న అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందాడు వెనుక వైపు ఉన్న తన బావమరిది గాయాలతో బయటపడినట్టు తెలిసింది. ఉపాధి కోసం వెళ్లి మృత్యువాత పడిన కుమారుని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. యువకుని మృతదేహాన్ని ఆదివారం పై పల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## ఆర్టీసీ పదవీ విరమణ సంఘ నిధికి రూ.10వేల విరాళం



కదిరి, మేజర్ న్యూస్: కదిరి డిపో ఏపీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఏర్పాటు చేసుకున్న అంత్య క్రియల నిధికి విశ్రాంత అసిస్టెంట్ మేనేజర్ హరి మోహన్, దుర్గం క్రిష్ణవేణి ఉపాధ్యాయురాలు కలసి రూ.10వేల రూపాయలు సంస్థ ప్రధాన కార్యదర్శి ఎస్.మహబూబ్ బాష, జాయింట్ కార్యదర్శి డి.సురేంద్రరెడ్డి లకు అందజేశారు. విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి చనిపోయిన సందర్భంలో అసోసియేషన్ తరపున ప్రస్తుతం ప్రతి బాధిత కుటుంబానికి రూ.4వేలు అందజేస్తున్నారు. తాను రిటైర్డు అయిన తదుపరి నెలకొల్పిన ఫ్రెండ్స్ ఇంటర్ నెట్ ద్వారా వచ్చే ఆదాయం రూ.10వేలు లను పదవీ విరమణ సంఘం శ్రేయస్సుకై ఇవ్వడం చాలా ఆనందంగా వున్నదని హరి మోహన్ తెలిపారు. పదవీ విరమణ తదుపరి ఎలాంటి పింఛన్ సదుపాయం లేని తమకు హరి మోహన్ ఇచ్చిన ఈ విరాళం చాలా గొప్పదని ప్రధాన కార్యదర్శి భాష, ఉప కార్యదర్శి సురేంద్రరెడ్డి కొనియాడారు.

# ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల నిరసన

### – జీతాల్లో కోత విధిస్తే ఉద్యమం తప్పదు – హెచ్చరికలు జారీ చేస్తున్న ఉద్యోగ సంఘాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయ ఆవరణములో NHM ఉద్యోగులకు వేతనాల కోత విషయమే NHM ఉద్యోగుల సమా వేశమును ఆ సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీధర్ బాబు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఆద ర్వములో సమావేశము కావడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశములో APNGGO రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదవా , జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి కార్యదర్శి చంద్రమోహన్ గారు ప్రసంగిస్తూ చిన్న స్థాయి ఉద్యోగుల వేతనాలకు FRS ను అనుసంధానం చేసి జిల్లా వ్యాప్తంగా 91 మంది వరకు వేతనాలలో భారీగా కోత విధిం చడం చాలా భాదాకారం అని దీనిని APNG GO పక్షంగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. చాలా మంది ఉద్యోగులకు FRS నందు ఉన్న చిన్న చిన్న సమస్యలు ఉదాహరణకు సర్వర్ నకు డేటా అనుసం ధానము కాకపోవడము, మహిళా ఉద్యోగుల కు అదనంగా ఉన్న స్పెషల్ క్యాజువల్ లీవులు FRS నందు అదనంగా చూపకపో వడం వలన లీవు లు ఎక్సీడ్ కావడం జరగడం వలన, లీవు ని యాడ్ చేసినప్పుడు యాక్సప్ట్ కొట్టడం లేటు కావడం వలన అవి ఆబ్సెంట్ గా చూపి వేతనాలు కట్ కావడం చాలా దారుణం అని తెలియజేసారు. సమా వేశం అనంతరం అక్కడే ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ అడ్మిన్ట్రేటివ్ ఆఫీసర్ గిరిజా మనోహర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో APNGGO వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస కుమార్, ఉమెన్ వింగ్ అధ్యక్షురాలు జమీలా బేగం హంసా జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, APNGGO తాలూకా అధ్యక్షులు అక్కులప్ప, శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్స్ సంఘం నుండి రాఘవేంద్ర, MPHEOల సంఘం నుండి జాఫర్ మొహిద్దీన్, త్యాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ సంఘం నుండి శర్మ, మస్తాన్, శివ అలాగే NHM ఉద్యోగులు జయవర్ధన్ రెడ్డి, మహేష్ రెడ్డి, ఖాదర్, సత్యనారాయణ,శివకుమార్, నాగరాజు, నాగమణి, ఖాజాబీ, తులసి, లక్ష్మక్క, జాఫర్, నాగరాజు,సుదర్శన్, నారాయణ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ విజయవంతం చేయండి

### – ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల ఐదున విజయవాడలో చేపట్టనున్న ఏపీ ఎమ్మార్పీఎస్ దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధుల సదస్సును జయప్రదం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎన్ లక్ష్మీనా రాయణ తెలిపారు. ఆయన ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న 11వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య పాల్గొన నున్నారని విజయవాడ లోని హనుమంతరావు గ్రంథాలయంలో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నో పోరాటాల ఫలితంతో సాధించుకు న్న ఏబిసిడి వర్గీకరణ, మాదిగల ఐక్యత, వారిపై జరుగుతున్న దాడులు, తదితర అంశాలపై చర్చ జరుగుతుందని కావున దీనికి జిల్లాలోని ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు తప్పక హాజరు కావాలని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులతో పాటు ఇతర రాష్ట్రాల నాయకులు సైతం హాజరు కానున్నారని, కావున శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులు మహిళ నాయకులు హాజరుకావాల ని ఆయన కోరారు. శ్రీ సత్య సాయి జిల్లా నుండి బయలుదేరుటకు సిద్ధంగా ఉన్నామని ఏపీ ఎమ్మార్పీ ఎస్ నాయకులు ,అభిమానులు, జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో వెళ్లడానికి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. విజయవాడకు తరలి వచ్చి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని ఆరో వార్డు లో మహిళా నాయకురాలు పర్వీన్ భాను అధ్యక్షతన నాయకులు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పర్వీన్ భాను మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందితే పొందిన వ్యక్తితో పాటు ఆ కుటుంబానికి భరోసా ఉంటుందని వివరించారు. కేవలం 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే.. ఏదైనా ప్రమాదం జరిగితే ఐదు లక్షలు ఆర్థిక సాయం అందుతుందని వివరించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలని కోరారని, అలాగే కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టేందుకు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు చైతన్య, శేషు బాబు, కేశవ్, బండల రాముడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.




## ఈనెల16న జరిగే మాదిగల ఆత్మీయ సదస్సుకు తరలిరండి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఈనెల 16న అనంతపురం నందు నిర్వహించే మాదిగల ఆత్మీయ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎం ఈ ఎఫ్ నాయకులు, తరలిరావాలని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గూనివాండ్ల నాగేంద్ర నాథ్ కోరారు. ఆదివారం పట్టణంలోని ఆర్అండ్‌బి లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను తక్షణ అమలు చేయాలని కోరుతూ ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నియామక ప్రక్రియలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న పేర్కొన్నారు. సమావేశంలో ఎం ఈ ఎఫ్ జాతీయ సభ్యు లు జి ఆనంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, కార్యదర్శి విజయ్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసులు, చిన్నపయ్య, నాగప్ప, పుల్లన్న శివనాథ్, విశ్వనాథ్, శ్రీనివాసులు, గంగా ధర్, సూరి, చక్రి, మురళి, బాలాజీ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# హైందవ శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సనాతన ధర్మాన్ని, ఆగమన శాస్త్ర ప్రాము ఖ్యత, హిందూ దేవాలయాల పరిరక్షణ కై హైందవ శంఖారావం పూరిస్తున్నట్లు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. నగరంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరిం చారు. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నయ్య,, కార్యదర్శి రమణ బాబు విభాగ్ సభ్యులు రామ్మూర్తి, యుగంధర్ రెడ్డి , లక్ష్మణ్ లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హైందవ సంప్రదాయంలో వెలసిన దేవాల యాలకు స్వయంప్రతిపత్తి ఇవ్వడానికి ముం దుగా కొన్ని సవరణలు చేయాలని పేర్కొన్నా రు. ప్రతి ఆలయం లోనూ అన్యమతులను తొలగిం చి హిందువులను మాత్రమే అవకాశాలు కల్పించాలన్నారు. ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలను , ప్రసాదాలు తయారీ నాణ్యత తో కూడి ఉండాలని, ఎవరైనా తప్పు చేస్తే వారికి కఠిన శిక్ష విధించాలన్నారు. ఆలయా ల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను హిందువులకు కేటాయిం చాలి. దేవాలయం భూములు అన్యక్రాంతం కాకుండా చూడాలని, అన్యాక్రాంతమైన భూము లను ఆలయాలకు అప్పజెప్పాలి అన్నారు. ఆలయాలలో రాజకీయ ప్రమేయం లేకుండా సేవ చేసే భక్తులని కేటాయించాలి, ఆలయంలో వచ్చే ఆదాయాన్ని ఆలయ ఖర్చులకు వినియోగిం చాలన్నారు. వీటన్నిటి పైన నిరసన కార్యక్రమం జనవరి 5న విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందువులం దరూ కార్యక్రమాన్ని వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి, సోమశేఖర్, కిషోర్, రవి, చంద్ర, రమేష్, సుదర్శన్ పాల్గొన్నారు.

# కార్తీక శోభను సంతరించుకున్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం





**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన పురాతనమైన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక శోభ సంతరించుకుంది. అనుకున్న అభివృద్ధిని సాధించడానికి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి సిద్ధమయ్యారు. నూతన తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. తారు రోడ్డు పై రంగురంగుల ముగ్గులు గుడికి వచ్చే భక్తులను ఆకర్షిస్తున్నాయి. గుడి నలువైపులా వెన్నెల ను తలపించేలా ఎల్ఈడి దీపాలు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రత, పచ్చదనంగా తీర్చిదిద్దారు. దేవాలయం వెలు పల, లోపల రంగు రంగుల దీపాలతో బహు సుందరంగా ముస్తాబు చేశారు. బుగ్గ రామలింగేశ్వరుని కి,పార్వతి దేవి అమ్మవారి లకు అంగరంగ వైభవంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి నామస్వరలతో శివయ్య దర్శనానికి తరలివస్తున్నారు.

# రాష్ట్రంలో సంస్థాగతంగా బిజెపి బలోపేతం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సంస్థగతంగా బిజెపి ఎంతో బలోపేతంగా మారిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే మిట్ట పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో పార్టీ నిర్మాణ కార్యశాలి కార్యక్రమం లో మిట్ట పార్థసారథి, సంధి రెడ్డి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ గత 45 రోజుల నుంచి దేశవ్యాప్తంగా మెంబర్షిప్ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, కేవలం 45 రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్లో 20 లక్షల పైగా పార్టీ సభ్యత్వం తీసుకోవడం శుభ పరిమాణం అన్నారు. ప్రతి మండలంలో బిజెపి సభ్యత్వం గణనీయంగా పెరిగిందని, కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పేద ప్రజల సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన అనేకమంది ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బూత్ స్థాయిలో బలమైన స్థితిలో బిజెపి ఉంటుందని ఉంటుందని, స్థానిక ఎన్నికల సమయానికి గ్రామస్థాయిలో బిజెపి బలపడుతుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవి రెడ్డి లక్ష్మీదేవి, వసుంధర, పార్లమెంటు కన్వీనర్ లలిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక్ రెడ్డి, కోనంకి శ్రీధర్, విశ్వనాథ్, అసెంబ్లీ కన్వీనర్లు కొనకొండ్ల రాజేష్, దేవ్ రాజు,బండారి కృష్ణమూర్తి, రవిరాజు, హీరోజీ రావ్, మండల అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బేస్ బాల్, సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థినులు ఎంపిక



**మడకశిర మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని గౌడన హల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థినిలు లావణ్య అండర్ 17 బేస్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కాగా అదే గ్రామానికి చెందిన దీక్ష అనే విద్యార్థిని అండర్ 17 సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారనీ పిడి అరుణ తెలిపారు. ఆదివారం జిల్లా స్థాయి పోటీలలో భాగంగా అనంతపురం పట్టణంలోని ఆడిట్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో వారు విజయం సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారనీ ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడంతో గౌడ నహల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# నూతన టిటిడి బోర్డు మెంబర్‌గా ఎన్నికైన భాను ప్రకాష్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు

తాడిపత్రి మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థాన కి నూతనంగా ఏర్పాటు చేసిన పాలకమండలి సభ్యుడిగా ఎన్నికైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి ని తాడిపత్రి బిజెపి నాయకులు బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్, యువ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గజ్జల పృథ్వి నాథ్ రెడ్డి ఆదివారం తిరుపతి పట్టణం లో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భగవంతుని సేవలో మరొకసారి భాను ప్రకాష్ రెడ్డి కి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్ రాజు, గొలుసు విశ్వనాథ్ రెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.



# పెట్రోల్ పోసుకొని టిడిపి కార్యకర్త ఆత్మహత్యాయత్నం

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధికారంలోకి వచ్చినా కూడా సత్యసాయి జిల్లాలో వైసీపీ నాయకుల హవా కొనసాగుతోంది. వైసీపీ నాయకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. తన పైన పెట్టిన కేసు ఉపసంహరించుకోకపోతే కుటుంబాన్ని హతమారుస్తామంటూ వైసిపి నాయకుడు అతని అనుచరుడు బెదిరించడంతో తెలుగుదేశం పార్టీకి చెందిన నారాయణ స్వామి కుమారుడు గౌతమ్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు. బుక్కపట్నం మండలం మారాల గ్రామానికి చెందిన నారాయణస్వామి వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరాడు, అతనిపైన కక్ష పెంచుకున్న వైసీపీ నాయకులు అతని అనుచరులు నిత్యం దూషణలకు దిగుతూ కవ్వింపు చర్యలకు పాల్పడుతూ గొడవలకు దిగుతుండడంతో బుక్కపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ వైసీపీ నాయకుడు అతనిపై అతని అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. పలమార్లు పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన ఫలితం లేదు. తిరిగి అదే స్థాయిలో కవిపు చరణకు పాల్పడు ఉండడంతో తిరిగి పోలీసులను ఆశ్రయించాడు. పాత కంప్లైంట్ ను వదిలేసి కొత్త కంప్లైంట్ ఇవ్వాలని పోలీసుల సూచించడంతో నారాయణస్వామి కుమారుడు గౌతమ్ బుక్కపట్నం పోలీస్ స్టేషన్లో తిరిగి ఫిర్యాదు చేశాడు.దీంతో చెలరేగిపోయిన వైసీపీ నాయకుడు అతని అనుచరులు మాపైనే కంప్లైంట్ చేస్తావా అంటూ



కంప్లైంట్ వెనక్కి తీసుకోకపోతే నిన్ను నీ కుటుంబాన్ని పూర్తిగా హతమరుస్తామని. గ్రామంలో మా బలం ఎక్కువగా ఉందని తీవ్రస్థాయిలో వైసిపి నాయకులు వర్గం బెదిరించారు. దీంతో బెంబేలె త్తిన టిడిపి కార్యకర్త నారాయణస్వామి కుమారుడు పెట్రోల్ తీసుకొని స్వగ్రామంలో ఒంటిపైన పోసుకొని అంటించుకున్నాడు. అక్కడే ఉన్న స్థానికులు గౌతమ్ ని సత్యసాయి జనరల్ ఆసుపత్రి కీ తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అతన్ని బెంగళూరు విక్టోరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.అతని పరిస్థితి తీవ్ర ఆందోళన కరంగా ఉంది. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు .గౌతమ్ తండ్రి పుట్టపర్తి నియోజకవర్గం లో టిడిపి కార్యకర్తలకు రక్షణ లేకుండా పోతుందని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని, వైసీపీ నాయకులు ఆగడాలు మాత్రం అడ్డుకునే వారే లేరని కన్నీటి పర్యవంతమయ్యాడు. తక్షణమే వైసిపి నాయకుల భారీ నుండి తమను రక్షించాలని ఆయన వేడుకున్నాడు.




## సమస్యల పరిష్కారం కోసం బహుజన ఉద్యోగులు ఏకం కావాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బహుజన ఉద్యోగులందరు ఏకం కావాలని విద్యుత్ శాఖ బహుజన ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఎన్జీవో హెమ్‌లో విద్యుత్ శాఖ ఏపీఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు విఎం రవిశంకర్ అధ్యక్షతన సంఘ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంజయ్య మాట్లాడుతూ బహుజన ఉద్యోగులు పూలే అంబేద్కర్ మార్గంలో వెళ్లితేనె అది సాధ్యమవుతుంది అని స్పష్టం చేశారు. అనంతరం అనంతపురం జిల్లా విద్యుత్ బహుజన ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా రీజినల్ అధ్యక్షుడిగా జె. మహేశ్వరరావు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను రీజనల్ సెక్రటరీగా కే. శ్రీధర్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఎన్నుకున్నారు. విద్యుత్ బహుజన ఉద్యోగుల యూనియన్ రీజినల్ అధ్యక్షుడిగా డి సమీవుల్లాను, రీజియన్ సెక్రటరీగా ఎస్కే మస్తాన్‌వలి, సీనియర్ అసిస్టెంట్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ , అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ వివేకానంద స్వామి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హమీదుల్లా బేగ్ సబ్ ఇంజనీర్లు ఫిరోజ్ ,శంకర్ నారాయణ కార్మికుల సంఘం నాయకుడు నాగార్జున తదితర కార్మికులు పాల్గొన్నారు.